


నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784.




## కాళేశ్వరంపై 10న సీఎం సమీక్ష!

బనకచర్ల-గోదావరి
అనుసంధానంపై కూడా..

ఉద్యోగుల అంశాలపైనే సుదీర్ఘ చర్చతో..
గురువారం నాటి భేటీలో జరగని సమీక్ష

ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 76 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజీలు : 8, వెల రూ. 4, /- శుక్రవారం - 06 - జూన్ - 2025

# కేడర్ ర్యాంక్ ప్రకారం
# గ్రామ పంచాయతీ సెక్రటరీలకు గ్రేడింగ్..



భట్టివిక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పొన్నం ప్రభాకర్ గారు మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించారు. కేబినెట్ నిర్ణయాల్లో ప్రధాన అంశాలు.. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు

- క్రమం తప్పకుండా డిపిసి ప్రమోషన్లు..
- జిల్లాల స్థాయిలో మెడికల్ ఇన్వాలిడేషన్ కమిటీల ఏర్పాటు..
- కొత్తగా నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు..
- అంగన్‌వాడీ వర్కర్లకు 2 లక్షల వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్..
- ఇకపై రిటైర్డ్ ఉద్యోగుల రీ-రిక్రూట్‌మెంట్ చేయరాదని నిర్ణయం.

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు డీఏలు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. ఒక డీఏను తక్షణమే చెల్లిస్తారు. మరో డీఏను ఆరు నెలల తర్వాత చెల్లిస్తారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రతి నెల కనీసం 700 కోట్ల చొప్పున చెల్లించి క్లియర్ చేయాలని నిర్ణయించారు. మిగతా..2లో

### ఉద్యోగుల డిమాండ్లపై
# క్యాబినెట్‌లో చర్చ.

## రెండు డీఏలు చెల్లించాలని నిర్ణయం




హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన తెలంగాణ మంత్రివర్గం ఉద్యోగుల డిమాండ్లపై ప్రధానంగా చర్చించింది. దాదాపు ఐదున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో.. ఉద్యోగుల సమస్యలపై అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక, డీఏ, ఆరోగ్య భద్రత పెండింగ్ బిల్లుల కార్యాచరణపై చర్చించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను భట్టి విక్రమార్క, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మిగతా..2లో




## ఛత్తీస్ గఢ్ లో భీకర ఎన్‌కౌంటర్...

- మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి
- బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ హతం
- సుధాకర్ తలపై రూ. కోటి రివార్డు
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో మోస్ట్ వాంటెడ్
- కొనసాగుతున్న భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్
- ఆరు నెలల్లో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యుల హతం

### స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..
# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ
## చెట్టు లేని జీవితాన్ని ఊహించలేం: పవన్ కల్యాణ్

- గత ప్రభుత్వంలో సీఎం హెలికాప్టర్‌లో వస్తున్నా చెట్లు నరికేశారు: చంద్రబాబు
- నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నాం
- ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- "రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది





అమరావతి: నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి. గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు. అప్పుడు సీఎం హెలికాప్టర్‌లో వస్తుంటే కూడా చెట్లు నరికారు. అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు. మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది?

స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. మిగతా..2లో



### మొక్కలు నాటకపోతే భవిష్యత్‌లో ఆక్సిజన్
## మాస్కులు పెట్టుకునే పరిస్థితి: మంత్రి పొన్నం
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

హైదరాబాద్: మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు.

### మళ్లీ కరోనా కలకలం... 24 గంటల్లో
# 564 కొత్త కేసులు.. ఏడుగురి మృతి
## భారత్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
## యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కు చేరిక
## కేరళలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు




ఢిల్లీ: దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన మహమ్మారి, ఇప్పుడు మళ్లీ విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది, మరణాలు కూడా



## పుతిన్ గట్టిగానే చెప్పారన్న ట్రంప్.. ధ్రువీకరించిన క్రెమ్లిన్

- ఉక్రెయిన్ డ్రోన్ల దాడికి తాము బదులుతీర్చుకుంటాం
- ప్రతీకార దాడులు చేయాలన్న తమ ప్లాన్ గురించి ఫోన్ కాల్‌లో ట్రంప్‌నకు వెల్లడి
- పుతిన్‌తో 75 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడా

### బెంగళూరు తొక్కిసలాట... కమిషనర్ సహా ఐదుగురు
# పోలీస్ అధికారులపై సస్పెన్షన్ వేటు

- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలో 11 మంది మృతి
- బెంగళూరు పోలీస్ కమిషనర్ సహా ఐదుగురు సీనియర్ అధికారుల సస్పెన్షన్
- ఘటనపై సీఐడీ దర్యాప్తునకు, జ్యుడీషియల్ కమిషన్‌కు సీఎం ఆదేశం
- ఆర్సీబీ, ఈవెంట్ కంపెనీ, కేఎస్‌సీఏపై ఎఫ్ఐఆర్ నమోదుకు ఉత్తర్వులు
- పరిణామాలపై కర్ణాటక హైకోర్టు సుమోటోగా పిల్ నమోదు
- అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా నిర్ధారణ




బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనపై తీవ్రంగా స్పందించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ బి. దయానంద, డీసీపీ (సెంట్రల్ డివిజన్) హెచ్.టి. శేఖర్‌తో సహా ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులను



తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. విచారణను క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)కి అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. విధానసౌధలో గురువారం నిర్వహించిన అత్యవసర మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైఖేల్ డి'కున్హా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. "కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (గిరీష్ ఎ.కె.), ఆ జోన్ అసిస్టెంట్ కమిషనర్ మిగతా..2లో




## 34 ఏళ్ల హెరిటేజ్ ప్రస్థానం.. వేడుకలకు హాజరైన మంత్రి నారా లోకేశ్

- హెరిటేజ్ ఫుడ్స్ 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేశ్
- ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించిన ఏపీ మంత్రి
- సంస్థ వ్యవస్థాపకులు చంద్రబాబు దార్శనికతను కొనియాడిన లోకేశ్
- హెరిటేజ్ ఫుడ్స్ 34 ఏళ్ల ప్రస్థానంపై నారా బ్రాహ్మణి సంతోషం

### బక్రీద్ వేళ కొందరు గోవులను దొంగ చాటుగా
# కబేళాలకు తరలించే అవకాశం ఉంది

గో సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పవన్ కల్యాణ్ సూచన
గోవులను పవిత్రంగా భావించే మన సంస్కృతిని కాపాడుకోవాలి
గోవధ చట్టరీత్యా నేరం, దాన్ని అరికట్టాలి
బక్రీద్ సందర్భంగా అక్రమ రవాణా జరగకుండా చూడాలి
అధికారుల చర్యలకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్న పవన్



అమరాతి: గోవులను సంరక్షించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గోవులను పవిత్రంగా ఆరాధించే గొప్ప సంస్కృతి మన సమాజంలో ఉందని, అటువంటి గోమాతలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. చట్టాలు కూడా గోవధను ఏమాత్రం అంగీకరించవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేశారు. "గోమాతల సంరక్షణ కోసం ఇప్పటికే ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అధికార యంత్రాంగానికి ప్రజల నుంచి పూర్తి సహకారం అందాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి" అని తెలిపారు. గో సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ దీన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో, కొందరు వ్యక్తులు గోవులను అక్రమంగా, దొంగచాటుగా కబేళాలకు తరలించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టేందుకు అధికారులు ఇప్పటికే పలు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన మిగతా..2లో

## తుర్కయాంజల్ పురపాలక సంఘానికి అవార్డ్

వేస్ట్ మేనేజ్మెంట్ విషయంలో అత్యుత్తమ పని తీరు

మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి.




తుర్కయంజాల్-ప్రభాత సూర్య: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుర్కయాంజల్ పురపాలక సంఘానికి అవార్డు దక్కింది. రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. తుర్కయాంజల్ పురపాలక సంఘం.. తమ పరిధిలో పారిశుభ్రం, పౌర సేవల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో పాటు వేస్ట్ మేనేజ్మెంట్ విషయంలో పనితీరుకు అవార్డ్ లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ,పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదులుగా తుర్కయాంజల్ పురపాలక సంఘ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి అవార్డు అందుకున్నారు.

## మొండి గౌరెల్లి లో భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయించండి

రెవిన్యూ సదస్సులో ఆర్డీవోకు వినతి పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్( జూన్ 05) మండల పరిధిలో మొండి గౌరెల్లి లో భూభారతి రెవెన్యూ సదస్సు మూడవరోజు కొనసాగుతున్నది. గురువారం రెవెన్యూ సదస్సు అనంతరం.. మొండి గౌరెల్లి గ్రామంలో సర్వే నెంబర్ 19,68,127 లలో ప్రభుత్వం భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయించాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డికి, యాచారం తాసిల్దారు అయ్యప్పకు గ్రామస్తులందరూ కలిసి వినతి పత్రం అందించారు. సుమారు 40 సంవత్సరాల నుండి అసైన్మెంట్ భూములు రైతులు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అటువంటి భూములను ప్రభుత్వం రైతుల దగ్గర గుంజుకోవడం దుర్మార్గమని గ్రామస్తులు అధికారులకు మొరపెట్టుకున్నారు. భూములు ఇచ్చేదే లేదని రైతులందరూ తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి అంజయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ, తాండ్ర రవీందర్, మేకల యాదగిరిరెడ్డి, కోలన్ బుచ్చిరెడ్డి, సంఘం రవి, రామ్ రెడ్డి, సత్తయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం రక్షించటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత

కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు



పీర్జాదిగూడ-ప్రభాత సూర్య: పర్యావరణం రక్షించటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని, అందుకొరకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టిఎస్ విఎన్ త్రిల్లేశ్వర్రావు అన్నారు. వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా "ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని" పురస్కరించుకొని స్థానిక శాంతివనం పార్క్, బుద్ధానగర్ పార్క్, బస్ డిపో, ప్రభుత్వ పాఠశాల పీర్జాదిగూడ,



సంపూర్ణ హోటల్ దగ్గర ప్రజలతో మమేకమై "పర్యావరణ పరిరక్షణ"పై అవగాహన కల్గించి, ప్లాస్టిక్ నిషేధించాలని అందుకొరకు జ్యూట్ బ్యాగ్లు, మొక్కలను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణ అనార్థాలు జరుగుతాయని, వివిధ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు. అనంతరం పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్ నుండి జ్ఞానజ్యోతి ఫార్మసి కాలేజి వరకు "స్వచ్ఛత ర్యాలీ"ని నిర్వహించారు. ఫార్మసి కాలేజి విద్యార్థులతో 100రోజుల కార్యచరణ ప్రణాళికపై ప్రతిజ్ఞ చేయించారు. పర్యవరణ పరిరక్షణపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ హైదరాబాద్ శాఖ జాయింట్ డైరెక్టర్ సంధ్యతో కలసి "వనమహోత్సవం లో పాల్గోని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 10 ముమ్మరంగా వాహన తనిఖీలు

డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల్లో 11 మంది పై కేసు నమోదు.

చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి...



చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 6 : మద్యం సేవించి మత్తులో తూగుతూ వాహనాల నడిపి ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు కొందరు, జల్సాల కోసం మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపి అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్నారు మరికొందరు. ఇలా రోజురోజుకు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వరుస ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా తనిఖీలు చేపడుతున్నామని, ఇకనుంచి రెగ్యులర్ గా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తామని, అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం చింతపల్లి మండలం మాల్ కేంద్రంలో ప్రధాన రహదారిపై వాహన తనిఖీలలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను పరీక్షించగా 11 మంది వాహనదారులు దొరికారని వారిపై కేసులు నమోదు చేశామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## మన్నెగూడలో పార్క్ స్థలంలో చెట్లు నాటిన అధికారులు

వంద రోజుల ప్రణాళికలో భాగంగా కార్యక్రమం



తుర్కయంజాల్- ప్రభాత సూర్య : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా నాలుగవ రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన్నెగూడలో పార్క్ స్థలంలో చెట్లు నాటారు. అలాగే తడి చెత్త పొడి చెత్త ప్లాస్టిక్ నిర్మూలన హానికరమైన చెత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దీనితో పాటు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై దృష్టి పెట్టాలని ప్లాస్టిక్ వలన పర్యావరణానికి మానవాళికి నష్టం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డి ఈ. బిక్షపతి, ఆర్ఓ. శ్రీనివాసులు, ఆర్ ఐ. వినయ్ మాజీ కౌన్సిలర్ హరిత యాదగిరి , వార్డు ఆఫీసర్లు, బిల్ బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి అందించిన కేంద్ర ప్రభుత్వం

బీజేవైఎం కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్.



చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 5 : చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో వర్షాకాలం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొడ్డటి మధు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా అందరికీ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉంటారని, పట్టణాల్లో వరదల కారణంగా నిరుపేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా 3 నెలలకు గాను ఒక వ్యక్తికి 18 కిలోల సన్న బియ్యంలో కేంద్రం వాట 15 కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నది కావున అర్హులైన ప్రతి ఒక్కరు రేషన్ కార్డులు అప్లికేషన్ చేసుకోగలరని అన్నారు. కార్యక్రమంలో బూతుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పగిళ్ల మహేష్, గార్లపాటి సైదులు, రేషన్ డీలర్, రేషన్ బియ్యం లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల పాలిట వరం భూభారతి

రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

తాళ్లపల్లిగూడలో భూభారతి అవగాహన సదస్సు.

రైతుల సద్వినియోగం చేసుకోవాలి.




మంచాల, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 5: భూ రికార్డులో తప్పులను సరిదిద్దడానికి రైతులకు మెరుగైన సేవలను అందించడానికి భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం రోజున తాళ్లపల్లిగూడలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణ కోసం భువివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి, ఎమ్మార్వో ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, ఈసి శేఖర్ గౌడ్, పాండురంగారెడ్డి, వీఆర్ వన్ వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, పెర్క మూర్తి,గోరె వీరేష్ గౌడ్, జిలమోని సత్తయ్య, లొంగారి మల్లేష్, కాస గణేష్ యాదవ్ ,ఎర్పుల నర్సింహ్మా, యశమోని శేఖర్ యాదవ్, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మంతని శివ యాదవ్, అమ్మనబోలు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చింతపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా గొడుగు శ్రీనివాస్ యాదవ్



చింతపల్లి ప్రభాత సూర్య ప్రతినిధి జూన్5: చింతపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 2007 వ సంవత్సరంలో దేవరకొండ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ సభ్యత్వాన్ని తీసుకుని, 2008వ సంవత్సరంలో మాల్ పట్టణంలో వెంకటేశ్వర కళాశాల అధ్యక్షునిగా, 2009వ సంవత్సరంలో మాల్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, 2010 సంవత్సరంలో చింతపల్లి మండల కన్వీనర్ గా, 2011లో కొండమల్లెపల్లి లో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని ఏబీవీపీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఏబీవీపీ నాయకులు అందరం అడ్డుకున్న కారణంగా, ఇష్టం వచ్చిన కేసులు దాదాపు నాపై 23 కేసులు పెట్టి 102 రోజులు దేవరకొండ సబ్ జైల్లో పెట్టగా జైలు జీవితం గడపడం జరిగింది. 2012 బిజెపి పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది వెంటనే వింజమూరు గ్రామ శాఖ అధ్యక్షునిగా బాధ్యత తీసుకొని, తదుపరి 2014లో బీజేవైఎం మండల ఉపాధ్యక్షునిగా, 2016లో బీజేవైఎం చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా, 2018లో బీజేవైఎం చింతపల్లి మండల అధ్యక్షునిగా, 2021లో బిజెపి చింతపల్లి మండల ఉపాధ్యక్షునిగా, ప్రస్తుతం ఎన్నిక కాబడిన నూతన బిజెపి మండల కమిటీలో చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారికి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు అన్నగారికి, బిజెపి మండల అధ్యక్షులు సముద్రాల నాగేష్ అన్న గారికి, బిజెపి జిల్లా నాయకులు కుకుడపు రామకృష్ణ కు , బీజేవైఎం రాష్ట్ర నాయకులు గొడ్డటి మధుకు, బిజెపి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామం లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ మల్లికార్జునస్వామి వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 5:

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో వందరోజుల కార్యక్రమం





ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 5: తతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పురపాలక సంఘంయందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉమెన్ ఫర్ ట్రీస్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ "చెట్లు నాటుధాం-పచ్చదనాన్ని పెంచుద్దాం" తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట , సీజీనల్ వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తలు పాటించవలసిన వంటి విషయాలపై అవగహాన, ప్లాస్టిక్ వాడకం, నిషేధం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం తర్వాత ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుట కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్, ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## 1.5 కిలోల గంజాయి పట్టివేత

షాద్ నగర్ సిఐ విజయకుమార్ వెల్లడి



షాద్ నగర్ (జూన్ 5): ప్రభాత సూర్య ప్రతినిధి: షాద్ నగర్ లో పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద కిలోన్నర గంజాయి లభించింది.. తీగ లాగితే డొంక కదిలినట్టు తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ అయిన గంజాయిని బయటికి తీసి ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ దీనిని తన బంధువు ద్వారా విక్రయించేందుకు తీసుకు వెళుతుండగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంచలన సంఘటన వివరాలను షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ గురువారం పత్రికా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పట్టణంలోని ఫరూక్ నగర్ యాదవ కాలనీ ఈద్గా వద్ద స్థానిక ఎస్సై దేవరాజ్ వాహనాల తనకి చేస్తుండగా అంజద్ (32) అనే యువకుడు చేతిలో కవర్ తీసుకొని అనుమానాస్పదంగా వెళుతుండగా పోలీసులు అతని వద్ద సోదా చేశారు. చేతి కవర్ లో గంజాయి వాసనను పసిగట్టి ఎస్సై దేవరాజ్ తదితర సిబ్బంది అతని అదుపులోకి తీసుకున్నారనీ సిఐ విజయ్ కుమార్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గులాం సుల్తాన్ అహ్మద్ (52) సీజ్ చేసి ఉంచిన గంజాయిని బయటకు తీసి తన వరుసకు కుమారుడైన అంజద్ కు అమ్మాలని అందజేశాడనీ పోలీసులు పేర్కొన్నారు. ఈ గంజాయిని అమ్మే క్రమంలో అంజాత్ షాద్ నగర్ పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. కంచె చేను మేసిన చందంగా తప్పుచేసి ఇరుక్కున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్, అంజద్ ఇరువురులను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 75 వేల విలువగల ఈ గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని తన వరుసకు బాబాయి అయిన గులాం సుల్తాన్ అహ్మద్ తో కలిసి గంజాయి విక్రయాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కేసును శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై దేవరాజును అభినందిస్తూ వారికి తగిన రివార్డు కోసం పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ తెలిపారు.

## మాగంటి గోపీనాథ్ అస్వస్థతకు కారణమేంటో చెప్పిన దాసోజు శ్రవణ్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు గుండె సంబంధిత సమస్య

గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స

ఆరోగ్యం మెరుగుపడుతోందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వెల్లడి

బీఆర్ఎస్ నేత సర్దార్ ఆత్మహత్య ఘటనతో తీవ్ర ఒత్తిడికి గురైన ఎమ్మెల్యే

పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు, పలువురు బీఆర్ఎస్ నేతలు

48 గంటల తర్వాత వైద్యుల హెల్త్ బులెటిన్ విడుదల

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో గుండె సంబంధిత సమస్యకు చికిత్స పొందుతున్నారని, ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వెల్లడించారు. మాగంటి గోపీనాథ్ ఆరోగ్యం గురించి దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే వైద్యానికి స్పందిస్తున్నారని తెలిపారు. వైద్యులు ఆయనను 48 గంటల పాటు పర్యవేక్షణలో ఉంచాలని నిర్ణయించారని, ఆ తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితిపై అధికారికంగా హెల్త్ బులెటిన్ విడుదల చేస్తారని వివరించారు. ఇటీవల బోరబండ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకుడు మహ్మద్ సర్దార్ ఆత్మహత్య చేసుకున్నారని, ఈ ఘటనతో మాగంటి గోపీనాథ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మీడియాకు తెలిపారు. మాగంటి గోపీనాథ్ ఆసుపత్రిలో ఉన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ముఠా గోపాల్ సహా పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తదితరులు ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వారు గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సీనియర్ వైద్యుల బృందం ఆయనకు మెరుగైన చికిత్స అందిస్తోందని, ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా బయటకు వస్తారనే విశ్వాసం తమకుందని దాసోజు శ్రవణ్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ

తెలంగాణ సచివాలయంలో మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో కళ్లు తిరిగి పడిపోయిన మంత్రి

వెంటనే ఆహారం అందించడంతో కోలుకున్న కొండా సురేఖ

మంత్రిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం నాడు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె, సమావేశం ప్రారంభానికి ముందే కళ్లు తిరిగి పడిపోయారు. ఈ ఘటనతో సచివాలయ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, మంత్రి కొండా సురేఖ ఉదయం నుంచి ఎలాంటి ఆహారం తీసుకోలేదని తెలిసింది. ఈ కారణంగానే ఆమె అస్వస్థతకు లోనై, సచివాలయంలోని తన ఛాంబర్ వద్దకు వెళుతుండగా సొమ్మసిల్లి పడిపోయినట్లు సమాచారం. మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయని తెలిసింది. వెంటనే అప్రమత్తమైన మంత్రి వ్యక్తిగత సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స అందించి, ఆహారం అందజేశారు. కాసేపటికి కొండా సురేఖ తేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులందరూ సచివాలయానికి చేరుకున్నారు. మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు వెంటనే ఆమె వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com



# ఏపీ కేబినెట్ నిర్ణయాలు - 175 ఎంఎస్ఎంఈ పార్కులు, 17 ఖైదీలకు క్షమాభిక్ష..!



అమరావతి: అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏడాది పాలనలో 25 పేపర్ లెస్ కేబినెట్ భేటీలు నిర్వహించిన చంద్రబాబుకు మంత్రులు అభినందనలు తెలిపారు. శ్రీకాకుళంలోని ఉద్దానం, చిత్తూరు జిల్లా కుప్పంలోని పలు ప్రాంతాలకు ఆర్వో ప్లాంట్లకు నిధుల కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేయాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత ఏదైనా నేరం చేస్తే క్షమాభిక్ష రద్దవుతుంది. ఎస్పీఎఫ్ లో 248 కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ ఇవ్వడంతో పాటు ఆ మేరకు కానిస్టేబుళ్ల సంఖ్యను తగ్గించడానికి కేబినెట్ అంగీకారం తెలిపింది. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడపగా మార్చేందుకు ఇచ్చిన నోటిఫికేషన్ కు ఆమోదం తెలిపింది. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో పోలీసు అకాడమీకి భూమి ఉచితంగా బదిలీకి ఆమోదం తెలిపారు. ఏలూరులో నిర్మించే హైదరాబాద్ ఐ ఇన్ స్టిట్యూట్ కు మాజీ ఐఏఎస్ దమయంతి ఉచితంగా ఇచ్చిన భూమిని బదలాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. దీనికి స్టాంప్ డ్యూటీ మినహాయిస్తారు. ఏపీ సీఆర్డీఏ తాజా భేటీలో తీసుకున్న నిర్ణయాల్ని ఆమోదించారు. ఏపీ పరిశ్రమల బిల్లు ద్వారా కార్మిక రంగ సంస్కరణలు, పారిశ్రామిక సంస్థలపై భారం తగ్గించడానికి ఆమోదం తెలిపారు. ఈ సవరణవల్ల మహిళలు రాత్రిపూట కూడా పనిచేసేందుకు భద్రత, రవాణా తదితర సౌకర్యాలు కల్పించేందుకు వీలు కలుగుతుంది. విశాఖలో హరిత హోటల్ యాత్రీ నివాస్ ఆధునీకీకరణ పనులకు అనుమతుల ధృవీకరణకు కేబినెట్ అంగీకారం తెలిపింది. అమరావతిలో ఏపీ క్వాంటం మిషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ డే కోసం పిలిచిన టెండర్లకు ఆమోదం తెలిపారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నారు.

## దేశవ్యాప్తంగా రెండు దశల్లో.. జనాభా, కుల గణన



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా జనాభా, కుల గణన రెండు దశల్లో జరుగనున్నది. చాలా కాలంగా వాయిదా పడుతున్న ఈ భారీ స్థాయి గణనకు తాత్కాలిక షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2027 మార్చి 1 నుంచి దేశ వ్యాప్తంగా జనాభా గణనతో పాటు కుల గణన కూడా ప్రారంభంకానున్నది. అయితే జమ్ముకశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబర్ నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కాగా, సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జాతీయ గణన నిర్వహించి జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్పీఆర్)ను అప్‌డేట్ చేస్తారు. 2011లో జరిగిన చివరి జనాభా గణనలో దేశ జనాభా 121 కోట్లకు పైగా నమోదైంది. గత పదేళ్లలో జనాభా 17.7 శాతం మేర పెరిగింది. మరోవైపు షెడ్యూల్ ప్రకారం 2021లో జనాభా గణన చేపట్టాల్సి ఉన్నది. అయితే కరోనా మహమ్మారి కారణంగా ఇది వాయిదా పడింది. తాజా జనాభా గణనలో కుల గణనను కూడా చేర్చడానికి రాజకీయ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఏప్రిల్‌లో ప్రకటించారు. దీంతో దేశ వ్యాప్తంగా జనాభా గణనతోపాటు కుల సర్వే కోసం కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది.

## మస్క్ ప్రయోగాలను వ్యతిరేకించిన ఆయన తండ్రి




ఢిల్లీ: అంతరిక్ష సర్వీసులు అందిస్తున్న ప్రైవేట్ కంపెనీల్లో కీలకంగా ఉన్న స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్‌మస్క్ ఆలోచనలను ఆయన తండ్రి ఎర్రోల్ మస్క్ వ్యతిరేకించారు. ఎలాన్ మస్క్ ప్రస్తుతం చేస్తున్న గ్రహాంతర ప్రయాణాల ప్రయోగాలపై ఎర్రోల్ మస్క్ విమర్శలు గుప్పించారు. రాకెట్లు మానవులు, ఇతర గ్రహాలను కాలనీలుగా మారుస్తాయని మస్క్ అభిప్రాయాలను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఎర్రోల్ మస్క్ తోసిపుచ్చారు. ఇది ఆచరణ సాధ్యం కాదని చెప్పారు. శాస్త్రీయంగా లోపభూయిష్టమైనదిగా పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ దీనికి బదులుగా గురుత్వాకర్షణ, అంతరిక్షంలోకి ప్రయాణించేందుకు పట్టే సమయాన్ని కుదించేలా అధ్యయనం చేయడం మేలని ఎర్కోల్ మస్క్ చెప్పారు. అంతరిక్ష అన్వేషణలో ఈమేరకు చేసే అధ్యయనాలు భవిష్యత్తు పురోగతికి కీలకంగా మారుతాయని అభిప్రాయపడ్డారు. ఆయన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కృషిని ప్రస్తావిస్తూ మానవాళి కేవలం రాకెట్లపై ఆధారపడకుండా లోతైన శాస్త్రీయ పరిశోధనలపై దృష్టి పెట్టాలని సూచించారు. స్పేస్‌ఎక్స్ ద్వారా అంగారక గ్రహంలో మానవుల నివాసానికి అనువుగా ఉండే ప్రదేశాలను, అక్కడి వాతావరణాన్ని తెలుసుకునేందుకు ఎలాన్ మస్క్ ప్రతిష్టాత్మక ప్రణాళికలు వేస్తున్నారు. ఈ సమయంలో ఆయన తండ్రి వ్యాఖ్యలు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి.

## కుప్పకూలిన మూడంతస్తుల భవనం



న్యూఢిల్లీ: దేశ రాజధాని న్యూఢిల్లీలోని రోహిణి సెక్టర్ 7లో మూడంతస్తుల భవనం బుధవారం కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు వ్యక్తులు భవనం కింద శిథిలాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమాచారం అందగానే ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, నగర పాలక సంస్థ సిబ్బంది హుటిహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈ భవనం కుప్పకూలిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ పరాస్ మాట్లాడుతూ.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ఈ భవనం కూలినట్లు సమాచారం అందిందని.. దీంతో వారంతా ఘటన స్థలానికి కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకున్నారని ఉన్నతాధికారులు వివరించారు.

# గగన్ యాన్ వైపు ప్రపంచం చూపు



భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవ సహిత అంతరిక్షయాత్ర గగన్‌యాన్ వైపు ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయి. మొత్తం నలుగురు వ్యోమగాములు ఈ యాత్రకు సిద్ధమవుతున్నారు. తొమ్మిది నెలలపాటు సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్ష కేంద్రంలో చిక్కుకున్న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ వ్యోమగాములు సురక్షితంగా బుధవారం భూమిపైకి చేరుకున్న తరువాత ఇప్పుడు భారత్ గగన్‌యాన్ చర్చ తెరమీదకు వచ్చింది. గగన్‌యాన్‌లో నలుగురు వ్యోమగాములు అంతరిక్షంలో ఏ విధంగా తమ లక్షాలను సాధిస్తారన్న చర్చ జరుగుతోంది. తొమ్మిది నెలల్లో సునీతా, విల్మోర్ ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గగన్‌యాన్ యాత్రలోని భారత వ్యోమగాములకు అంతరిక్షంలో ఆరోగ్య సమస్యలను నివారించాలంటే ఏం చేయాలని శాస్త్రవేత్తలు ఆలోచిస్తున్నారు. శాస్త్రవేత్తల వివరాల ప్రకారం గురుత్వాకర్షణ లోపం వల్ల అంతరిక్షంలో వ్యోమగాములు ఎముకలు, కండరాలు క్షీణిస్తాయి. ప్రతి 30 రోజులకు ఎముకలు 12 శాతం వరకు సాంద్రతను కోల్పోతాయి. ఆరు నెలల్లో ఇది 10 శాతం వరకు పెరగవచ్చు. భూమికి తిరిగి వచ్చాక వ్యోమగాముల్లో ఎముకల సాంద్రత తిరిగి సాధారణ స్థాయికి రావడానికి నాలుగేళ్లు పట్టవచ్చు. అలాగే రోదసీలో ఉన్నప్పుడు రెండు వారాలు గడిచాక కండరాలు 20 శాతం వరకు క్షీణించవచ్చు. గురుత్వాకర్షణకు సంబంధించిన సమాచారాన్ని మెదడుకు చేరవేసే చెవిలోని వెస్టిబ్యులర్ అవయవ ప్రక్రియ కూడా దెబ్బతింటుంది. వ్యోమగాముల తలభాగంలో అధికంగా చేరే ద్రవాల కారణంగా దృష్టి లోపాలు ఏర్పడవచ్చు. గుండె, మెదడు, రక్త ప్రసరణ వ్యవస్థల్లో తేడాలు కనిపిస్తాయి. భూకక్ష లోని రేడియో ధార్మికత వల్ల తెల్లరక్తకణాలు తగ్గిపోయి, రోగనిరోధక వ్యవస్థ బలహీనపడవచ్చు. వీటన్నిటికీ తోడు మూత్రపిండాల్లో రాళ్ల సమస్య వీరిని ఎక్కువగా వేధిస్తుంది. ఈ పరిష్కారం కోసం భారత్‌లో పరిశోధనలు చేపడుతున్నారు. ఎముకల నుంచి కాల్షియం అధికంగా నష్టపోవడం, మూత్రంలో ఆమ్ల పరిమాణం అధికంగా ఉండటం, తదితర కారణాల వల్ల వ్యోమగాముల్లో మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఏర్పడుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎముకల నుంచి కాల్షియం విడివడి మూత్రపిండాల్లో పేరుకుని రాళ్లుగా మారతాయని అంటున్నారు. అందుకే అంతరిక్షంలో మానవ మూత్రపిండాల్లో వచ్చే మార్పులపై అధ్యయనం చేయడానికి ఫ్రూట్‌ఫ్లై (పండుటీగలు)లను ఎంచుకున్నారు. ఈ పండుటీగల శరీర నిర్మాణం మానవ శరీర నిర్మాణానికి దగ్గరగా ఉంటుంది. మానవుల్లో వ్యాధులు కలిగించే జన్యువులను పోలినవి పండుటీగల్లో 77 శాతం ఉంటాయి. జన్యుకూర్పు, పనితీరు, నిర్మాణ పరంగా పండుటీగల్లో మాల్పీజియన్ నాళిక మానవ మూత్రపిండాలను పోలి ఉంటుంది. గగన్‌యాన్ యాత్రలో ఫ్రూట్‌ఫ్లైలను అంతరిక్షంలోకి తీసుకెళ్లి అధ్యయనం చేస్తారు. దీనికోసం ఐఐఎస్‌టి ఒక ప్రత్యేక కిట్‌ను రూపొందించింది. ఇందులో 20 సండుటీగలకు చోటు కల్పిస్తారు. భూమ్యాకర్షణ శక్తి ఏమాత్రం లేని వాతావరణంలో ఈ పండుటీగల శరీరాల్లో కలిగే మార్పులు అనేక కొత్త విషయాలను బహిర్గతం చేసే అవకాశం ఉంది. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్తులో మానవ అంతరిక్షయానాన్ని మరింత సులభతరం చేయడానికి దోహదం చేస్తాయని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. గగన్‌యాన్‌లో ఈ విధమైన జీవ పరిశోధన చేపట్టడం భారత్‌కు గర్వకారణమవుతుంది. ఇక గగన్‌యాన్‌కు సంబంధించి భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందంగా చరిత్ర సృష్టించనున్నారు. 40 ఏళ్ల తరువాత మరోసారి భారతీయులు అంతరిక్షంలోకి వెళ్లనుండటం విశేషం. ఇప్పటివరకు భారత దేశం నుంచి కేవలం వింగ్ కమాండర్ రాకేష్ శర్మ మాత్రమే 1984లో సోవియట్ యూనియన్ సాయంతో అంతరిక్షంలోకి వెళ్లారు. ఇస్రో హ్యూమన్‌స్పేస్ ఫ్లైట్ సెంటర్, అమెరికాకు చెందిన అక్సియోమ్ స్పేస్‌తో ఒప్పందం కుదుర్చుకుని భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపిస్తుంది. దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్షలోకి చేర్చి, మూడు లేదా ఐదు రోజుల తరువాత తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నదే ఈ ప్రయోగం ముఖ్యలక్షం. వాస్తవానికి 2022 లోనే ఈ ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదాపడుతూ వచ్చింది. ముందుగా అనుకున్నట్టు 2025లో కాకుండా 2026లో దీనిని చేపట్టడానికి నిర్ణయించారు. గగన్‌యాన్ వ్యోమనౌక భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులో భూమ్యాకర్షణ శక్తి ఏమాత్రం లేని (జీరో గురుత్వాకర్షణ) పరిస్థితుల్లో భూమి చుట్టూ పరిభ్రమిస్తుంది. భూమి చుట్టూ మూడు నుంచి అయిదు రోజుల వరకు తిరిగి వ్యోమనౌక గుజరాత్ తీరంలోని తన స్థావరానికి చేరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ అంతరిక్ష పరిశోధన వల్ల అనేక వాస్తవాలు వెలుగులోకి వస్తా యి. భూవాతావరణం, ప్రకృతి విపత్తులు, కాంతి కాలుష్యం, తదితర అంశాలపై పరిశోధనలకు వీలవుతుంది. అంతేకాక, సంక్లిష్టమైన వ్యాధులు రూపాంతరం చెందడం, ఔషధాలపై ప్రయోగాలు, వ్యాధి నిర్ధారణ సాధనాల తయారీకి దోహదం కలుగుతుంది. అందుకనే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నిర్వహణకు 15 దేశాలు ఏటా 300 కోట్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి.

# కాస్మిక్ వెలుగుల జాడకై మరో ప్రయాణం



అనంత విశ్వరహస్యాలను అధ్యయనం చేయడమే అంతిమ లక్ష్యం గా ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ వంటి ఎంతోమంది శాస్త్రవేత్తలు తమ జీవితాలను త్యాగం చేశారు. తాజాగా అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా చేపట్టిన భారీ ప్రయోగం స్పియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీ మళ్ళీ యావత్ ప్రపంచానికి ఓ సరికొత్త సవాల్‌గా మారింది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో కాలిఫోర్నియా నుంచి స్పియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీను, నాలుగు ఉపగ్రహాలతో కలిపి నాసా విజయవంతంగా అంతరిక్షంలోకి పంపింది. అనంత విశ్వానికి సంబంధించిన పూర్తి ఖగోళ సమాచారం, అంతరిక్షపు పూర్తి చిత్రపటాన్ని మానవాళికి అందించే ప్రధాన లక్ష్యంతో ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ పనిచేస్తుంది. పాలపుంతల ఆవిర్భావం ఎలా జరిగింది? బిగ్ బ్యాంగ్‌కు సంబంధించిన కాస్మిక్ వెలుగుల జాడ ఎలా వుండేది? గెలాక్సీల సంఖ్య ఎంత? వంటి ఎన్నో సందేహాలకు త్వరలోనే మనం జవాబులు వెతకవచ్చు. ఇప్పటివరకు మన విజ్ఞానప్రగతి చూడని కొత్తకోణంలో విశ్వాన్ని ఆవిష్కరించబోతుంది ఈ ప్రయోగం. ఈ అబ్జర్వేటరీతోపాటు అంతరిక్షంలోకి వెళ్ళిన నాలుగు ఉపగ్రహాలు సూర్యుని ఉపరితల వాతావరణాన్ని అధ్యయనం చేస్తాయి. మన సౌరకుటుంబానికి సూర్యుడే అధిపతి. సూర్యుని ఆవిర్భావంగురించి సమగ్ర శాస్త్రీయ సమాచారం పొందితేనే మనం విశ్వ సరిహద్దుల అంతాన్ని చూడగలం. అనంత శక్తి విషయంలో సూర్యుని ఉపరితలంపై జరిగే రసాయన చర్యలపై శాస్త్రవేత్తలకు ఎన్నో అంతుచిక్కని ప్రశ్నలు శతాబ్దాలుగా ప్రయాణం చేస్తూనే వున్నాయి. ఏనాటికైనా సూర్యునిపై మనిషి అడుగులు పెట్టాల్సిన అవసరం కోసం మానవ ప్రయత్నం ఎప్పటికీ కొనసాగుతూనే వుంటుంది. 488 మిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ దాదాపు 500 కెజీల బరువు ఉంటుంది. కోన్ ఆకారంలో ఉండే ఈ అబ్జర్వేటరీ పరారుణ కిరణాల సాయంతో అందమైన అంతరిక్షాన్ని పరిశీలిస్తూ ఆరు నెలలకొకసారి తాను దర్శించిన ఖగోళ పటానికి సంబంధించిన 3డీ చిత్రాన్ని రూపొందిస్తుంది. ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ అందించే ఖగోళ సమాచారం విశ్లేషణలో జేమ్స్ వెబ్ టెలిస్కోప్, హబుల్ టెలిస్కోప్‌లు కూడా సహాయకారిగా వుండబోతున్నాయి. స్పియరెక్స్ అబ్జర్వేటరీ రెండు సంవత్సరాల పాటు అంతరిక్షంలో తన విధులను నిర్వర్తిస్తూ విశ్వానికి సంబంధించిన సమగ్ర ఖగోళ సమాచారంతో పాటు, బిగ్ బ్యాంగ్‌కు సంబంధించిన ఎన్నో రహస్యాల గుట్టును విప్పునుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 20వ శతాబ్దపు శాస్త్రవేత్తల అన్వేషణలో బయటపడ్డ సంచలన సత్యాలైన గురుత్వాకర్షణ తరంగాలు, బ్లాక్ హోల్స్, విశ్వం విస్తరిస్తూనే వుంది వంటి పలు అంశాలు విశ్వాన్ని అర్థం చేసుకోవడంలో, విశ్వార్భావం, పరిణామ క్రమంలో ఎన్నో చిక్కుముడులను సృష్టించాయి. అయినా శాస్త్రవేత్తలు తమ ఆత్మవిశ్వాసంతో, అలుపెరగని బాటసారులుగా విశ్వరహస్యాల అన్వేషణలో శతాబ్దాలుగా సుదూర ప్రయా ణం, ప్రయత్నాల పరంపరను కొనసాగిస్తూనే వున్నారు. చంద్రుడు, అంగారక గ్రహాలపై బుడిబుడి అడుగుల ప్రయాణంలో కొంత పురోగతి సాధించారు. ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అన్నట్లు 'ఈ విశ్వం ఎంత పెద్దదైనా కావోచ్చు..! కానీ నీ ప్రయత్నం ముందు చాలా చిన్నదే..!' నూతన వెలుగు రాకకై చీకటి దారిలో మనిషి వేసే ప్రతి అడుగు భవిష్యత్తు తరాలకు ఓ ముందడుగే..! శాస్త్రీయ దృక్పథంతో త్వరలోనే అంతరిక్ష పరిశోధనల్లో మనమంతా ఎన్నో విప్లవాత్మక ఫలితాలను సాధించాలని ఆశిద్దాం.

# మళ్లీ భారత్ కు చమురు సంక్షోభం!



పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది. మనకు ఎఉ్కవగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మనదేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. గత సంవత్సరం జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెస్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే. అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది. 2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి. 2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది. భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ)ఈ నివేదికను రూపొందించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది. ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్ష్యం. చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 20232024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ. స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 202122 లో తగ్గాయి. భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నామంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం భారీగా పెరుగుతున్నట్టే భావించక తప్పదు. 2024 ఏప్రిల్ 1నాటికి ఏడాదికి 256.8 మిలియన్ టన్నుల చమురును రిఫైనింగ్ చేసే సామర్థం భారత్‌కు ఉందని తేలింది. దీంతో ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా తరువాత నాలుగో రిఫైనర్‌గా భారత్ నిలుస్తోంది.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# వ్యక్తిగత ప్రపంచం

## (విశ్లేషణ)

'ఒక గ్రంథాలయం, ఒక గార్డెన్ ఉందంటే నీకు కావాల్సినవన్నీ ఉన్నట్టే' అన్నారు రోమన్ తత్వవేత్త సిసిరో. ఆ రెండింటితో పాటు ఇంకా ఎన్నో ఉన్నప్పటికీ, కేవలం గ్రంథాలయం గురించే ముచ్చటగా తలుచుకున్నారు ఇటీవల ముగిసిన 'జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్'లో తల్లి, రచయిత్రి సుధామూర్తితో అక్షతామూర్తి (బ్రిటన్ మాజీ ప్రధాని రిషీ సునాక్ భార్య) సంభాషిస్తూ తల్లికీ, తండ్రి (నారాయణ మూర్తి)కీ విడి పర్సనల్ లైబ్రరీలు ఉండేవనీబీ తల్లి దగ్గర సాహిత్యం, చరిత్ర పుస్తకాలుంటే, తండ్రి దగ్గర సైన్సు, టెక్నాలజీ పుస్తకాలుండేవనీబీ తానూ, తమ్ముడు రోహన్ రెంటినీ కలగలిపి చదివేవారమనీ చెప్పారు. అన్నట్టూ, రోహన్ మూర్తి పూనికతో 2015లో ప్రారంభమైన 'మూర్తి క్లాసికల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా' భారత సాహిత్యంలోని అన్ని క్లాసిక్స్ ఆంగ్లానువాదాలను ప్రచురిస్తోంది. ఏమైనా ఈ 'ఇన్ఫోసిస్' కుటుంబం పర్సనల్ లైబ్రరీ అనే భావనను మరోసారి సాహిత్య పాఠకులకు తియ్యగా గుర్తుచేసింది. వ్యక్తిగత లైబ్రరీ అనేదానికి నిర్దిష్ట కొలతలు లేవు. అన్ని సైజుల్లో, షేపుల్లో ఉంటుంది. అసలు ఏ ఆకృతి లేకుండా కేవలం పుస్తకాల దొంతర రూపంలోనూ ఉండొచ్చు. ఒంటరి పాఠకుడిగానూ, జీతం లేని లైబ్రేరియన్‌గానూ ద్విపాత్రాభినయం చేసే ఒకరి లైబ్రరీ ఇంకొకరి లైబ్రరీలా ఉండదు. అది వారి అభిరుచికీ, సౌకర్యానికీ అద్దం. పుస్తకాలను అక్షర క్రమంలో పెట్టుకుంటామా, సైజుల వారీగానా, వర్గీకరణ పరంగానా, రచయితల పరంగానా అన్నది వారి వారి ఛాయిస్. ఠక్కున తీసి చదువుకోగలిగే ఫేవరెట్స్ ఎక్కడ పెట్టుకోవాలో, రిఫరెన్స్ కోసం అవసరమయ్యే పుస్తకాలు ఎటువైపుంచాలో, ఎప్పుడోగానీ తీయమని తెలిసేవి ఎటు పక్కుంచాలో, అసలు ప్రతిపూటా తీయడం వల్ల నలిగిపొయ్యే నిఘంటువుల లాంటివి ఎక్కడ ఉంచితే మేలో, కొనడమేగానీ ఎన్నడూ పేజీ తిప్పిన పాపానపోని పుస్తకాలను ఏం చేయాలో ఎవరిది వారికే తెలుస్తుంది. ఏ పుస్తకం పక్కన ఏది వస్తే చెలిమి చేసినట్టుంటుందో, దేని పక్కన ఏది రాకుండా చూసుకుంటే గొడవ తప్పించినట్టు అవుతుందో కూడా చూసుకోవాలి.లైబ్రరీ అనేది భిన్న రూపాలుగా విస్తరించి ఉంటుందనేది నిజమే అయినా, ప్రాథమికంగా అది అచ్చు పుస్తకాల నిలయం. అమెరికా రచయిత్రి సూసన్ సోంటాగ్ దగ్గర 15,000 పుస్తకాల భారీ భాండాగారం ఉండేది. వాటిని ఆమె ఆర్ట్, ఆర్కిటెక్చర్, తత్వశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, చరిత్ర, మతం... ఇలా ప్రక్రియలుగా విభజించి పెట్టుకునేవారు. అర్జెంటీనా- కెనడా రచయిత ఆల్బెర్టో మాంగ్యూల్ దగ్గర ఏకంగా 35,000 పుస్తకాలు ఉన్నాయి.వాటిని ఎక్కడా సరిగ్గా సర్దుకోలేక ఫ్రాన్స్‌లో అవి పట్టేంతటి ఒక పాత భవంతి దొరికితే దాన్ని ఆయన కొనేశారు. ఇక అబ్బురపరిచే మేధానిధి లాంటి 'బాబాసాహెబ్' అంబేద్కర్ తన జీవితకాలంలో తన నివాసం 'రాజగృహ'లో సుమారు యాభై వేల పుస్తకాలను సేకరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద వ్యక్తిగత గ్రంథాలయాల్లో ఇదీ ఒకటి. వందల నుంచి వేల పుస్తకాల ఇంటి లైబ్రరీలు ఉన్న రచయితలు, సాహిత్య ప్రేమికులు తెలుగులోనూ గురజాడ అప్పారావు నుంచి మొదలుకొని ఎందరో ఉన్నారు.సాహిత్య వాసన ఉన్నవారికైనా ఒకరి ఇంటికెళ్తే ముందు చూపు పడేది వారింట్లో ఉన్న పుస్తకాలపైనే! అది సంభాషణకు మంచి ఊతం కాగలదు. కానీ అన్నీ మూటగట్టేసి అటక మీద పెట్టేసే జీవితపు కరుకు వాస్తవంలోకి మనుషులు జారిపోతున్నారు. అందుకే కనీసం ప్రదర్శన నిమిత్తం అయినా లైబ్రరీలు ఇళ్లల్లో ఆకర్షణగా ఉండటం లేదు. చేతిలో పుస్తకంతో కనబడటం పాత వాసనగా మారిపోయింది. కలిసి ఒక సినిమాకో, షాపింగ్‌కో వెళ్లినట్టుగా స్నేహంగా లైబ్రరీకి వెళ్లడం అనేది ట్రెండీగా ఉండటం లేదు.అందుకే పర్సనల్ లైబ్రరీలు అటుండనీ, అసలు లైబ్రరీలే తగ్గిపోతున్నాయి. పుస్తకాలను చదవడం బరువైపోతోంది, వాటిని నిర్వహించడం భారమైపోతోంది. "మనం చదివిన స్కూల్ లైబ్రరీలోని తెలుగు పుస్తకాలు గత పాతికేళ్లుగా చదివినవాళ్లు లేరుట. తీసేస్తున్నారని తెలిసి కొంచెం సొమ్ము ఇచ్చి కొనేశాను' అంటూ విశ్వం నుంచి మెసేజ్" అని మొదలవుతుంది విజయ కర్రా రాసిన 'ఆ ఒక్కటి' కథ. కథానాయకుడు పదో తరగతిలో ఉన్నప్పుడు రాసిన ప్రేమలేఖను ఆ అమ్మాయికి ఇచ్చే ధైర్యం లేక ఒక పుస్తకంలో పెడతాడు.ఇన్నింట్లో ఆ పుస్తకం ఏమిటో ఇన్నేళ్ల తర్వాత వెతకడం ఇందులో కథ. ఆ పుస్తకాల డబ్బాలు విప్పుతు న్నప్పుడు బయటపడే తెలుగు, బెంగాలీ, సంస్కృత, రష్యన్ రచయితల పేర్లు బయటికి చదువు కోవడం పుస్తక ప్రేమికులకు మాత్రమే అర్థమయ్యే సంతోషం. చివరకు 'భ్రమరవాసిని' నవల ఆఖరు పేజీలలో ఆ ప్రేమలేఖ బయటపడుతుంది. అలా 'మన జాతి సంపద' ఏమిటో తెలుస్తుంది.ఇటాలియన్ రచయిత అంబెర్తో ఎకో వ్యక్తిగత గ్రంథాలయంలో ముప్పై వేలకు పైగా పుస్తకాలు ఉండేవి. ఇందులో చాలా పుస్తకాలు చదవనివి ఉంటాయని దీన్ని 'యాంటీ-లైబ్రరీ' అని అభివర్ణించారు లెబనీస్-అమెరికన్ వ్యాసకర్త నసీమ్ నికోలస్ తలాబ్. ఒక్క క్లిక్ దూరంలో వందల ఈ-బుక్స్ అందుబాటులో ఉన్న సాంకేతిక యుగంలో, అవసరమైనది ఇట్టే బ్రౌజ్ చేయడం వీలుకాక పుస్తకాల దొంతరలన్నీ తిప్పి తిప్పలు పడాల్సిన పరిస్థితిలో... మన ఇంట్లో 'స్పేస్' ఇవ్వాల్సివచ్చే భౌతిక పుస్తకం విలువైనది అయివుండాలి.కానీ పుస్తకాలంటూ ఇంట్లో ఉండాలి. ఎందుకంటే డిజిటల్ పుస్తకం చదివిన ఫీలివ్వదుబీ పుస్తకంలోని విషయమే తప్ప, ఆ పుస్తకం బయటి వ్యవహారంతో ముడిపడే జ్ఞాపకాన్నివ్వదు. మనసుకు నచ్చే కొన్ని పుస్తకాలతో అయినా ఇంటిని అలంకరించుకుందాం. గుండెల్లో భౌతిక పుస్తకాన్ని పదిలపరుచుకుందాం.

# ట్రంప్ 'గోల్డ్ కార్డ్' వీసాను తిరస్కరించిన బిలియనీర్లు.. కారణమిదే




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన %వి%5 మిలియన్ 'గోల్డ్ కార్డ్' వీసా పథకానికి పెద్దగా ఆదరణ లభించడం లేదు. దీంతో ఈ పథకం విఫలమైందని అర్థమవుతోంది.. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ వ్యాపారవేత్తలు ఈ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఫోర్బ్స్ నిర్వహించిన తాజా సర్వే ప్రకారం, 18 మంది బిలియనీర్‌లలో దాదాపు మూడొంతులు ఈ పథకంలో పాల్గొనడం గురించి ఆలోచించలేదని పేర్కొన్నారు.

- గోల్డ్ కార్డ్ వీసా లక్ష్యం ఏమిటి?

ట్రంప్ ప్రభుత్వ పరిపాలనలో ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక వీసా పథకం ద్వారా విదేశీ బిలియనీర్‌లు అమెరికాలో ప్రాపర్టీ కొనుగోలు చేయడం, వ్యాపారాలను ప్రారంభించడం, దేశీయ పెట్టుబడులు పెంచడం అనే లక్ష్యంతో ముందుకు తీసుకువచ్చారు. కానీ ఈ పథకం బిలియనీర్ల నుంచి ఆశించిన విధంగా స్పందనను పొందలేకపోయింది.

- బిలియనీర్లు ఎందుకు ఆసక్తి చూపడం లేదు?

ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, ఈ పథకంపై బిలియనీర్‌ల ఆసక్తి తక్కువగా ఉండడానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. ఫోర్బ్స్ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం, 18 మంది బిలియనీర్‌లలో దాదాపు మూడొంతులు ఈ పథకంలో ఆసక్తి లేదని తెలిపారు. "ధనికులు ఈ వీసాను ఎందుకు ఉపయోగించుకోవాలి అనేది అర్థం కావడం లేదు" అని ఒక రష్యన్ బిలియనీర్ అన్నారు. మరొకరు "ఇప్పుడు వ్యాపార ఆలోచనలను చాలా తక్కువ ఖర్చుతో అమలు చేయాలని చూస్తున్నాం. దీని కోసం %వి%5 మిలియన్ ఖర్చు చేయాలనే అవసరం వస్తుంది?" అని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని రెండో అతిపెద్ద హాస్పిటల్ చెయిన్ చైర్మన్ అయిన అభయ్ సోయి ఈ పథకాన్ని పూర్తిగా తిరస్కరించారు. "ఈ శతాబ్దంలో భారతదేశం తప్ప మరే దేశపు పౌరుడిగా నేను ఉండదలచుకోను అని ఆయన స్పష్టం చేశారు.

-వీసా తీసుకోకపోవడానికి ప్రధాన కారణాలు ఇవీ

అమెరికా వలస విధానాల అనిశ్చితి : ట్రంప్ పాలనలో వలస విధానాలు తరచుగా మారిపోతుంటాయి. దీనివల్ల పెట్టుబడిదారులు అమెరికాలో స్థిరపడటంపై సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరికి ఇప్పటికే ప్రీమియం వీసా మార్గాలు అందుబాటులో ఉండటం : చాలా మంది బిలియనీర్‌లు ఇప్పటికే ఇతర ప్రత్యేక వీసా పథకాల ద్వారా అమెరికాలో బస చేసేందుకు వీలుగా మార్గాలను ఏర్పరుచుకున్నారు.

పన్నుల భారం : అమెరికాలో పెట్టుబడులు పెడితే అధిక పన్నులు విధించే అవకాశం ఉండటంతో కొందరు దీని వైపు ఆసక్తిని కోల్పోయారు.

వేరే దేశాల్లో మెరుగైన అవకాశాలు : కెనడా, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాలు సులభమైన పెట్టుబడి వీసా విధానాలను అమలు చేయడంతో బిలియనీర్‌లు వాటిని ఎంపిక చేసుకుంటున్నారు.

- గోల్డ్ కార్డ్ వీసా పథకం భవిష్యత్తు?

ఈ పథకం ప్రస్తుత పరిస్థితుల్లో విజయవంతం కావడానికి అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. అమెరికా వీసా విధానాలు మరింత సౌలభ్యంగా మారితే.. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధంగా ప్రణాళికలు రూపొందిస్తే మాత్రమే ఇది విజయవంతం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, కొత్తగా రాబోయే అధ్యక్షుల పరిపాలన ఏ విధంగా వీసా విధానాలను మార్చుతుందో కూడా కీలకంగా మారనుంది. ఈ నేపథ్యంలో అమెరికా పెట్టుబడిదారులకు మరింత అనుకూలమైన అవకాశాలను సృష్టించగలిగితే మాత్రమే బిలియనీర్‌లు 'గోల్డ్ కార్డ్' వీసాకు ఆసక్తి కనబరచే అవకాశముంది.

# 'పరీక్షా' కాలం



సాధారణంగా మార్చి అనగానే మనకు గుర్తొచ్చేది వేసవికాలం. విద్యార్థులకు మాత్రం 'పరీక్షా' కాలం. నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈనెల ఇరవైఐదు వరకు కొనసాగుతాయి. ఈ పరీక్షలు నడుస్తుండగానే ఇరవై ఒకటి నుంచి ఎస్సెస్సీ ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతాయి. ఇవి ఏప్రిల్ నాలుగుతో ముగుస్తాయి. పరీక్షలనగానే విద్యార్థులను సహజంగానే ఒక భయం వెంటా డుతుంది. అనవసరపు ఆందోళన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారితీస్తుంది. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణం. ప్రతికూల ఒత్తిడి పెరిగిన విద్యార్థుల్లో ఏకాగ్రత సడలడం, టెన్షన్ పెరగడం, అనుకున్న స్థాయిలో రాణించకపోవడం జరిగేదే. అంతమాత్రాన జీవితమంతా ఏదో అయిపోయిందనే భ్రమలో వారిని ముంచకూడదు. దీంతో పరీక్షలు సరిగా రాయనివారు, ఫెయిల్ అవుతామేమోనన్న ఆందోళనలో ఉన్నవారు మరింత కుంగుబాటుకు లోనవుతారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాలి. నేడు విద్యార్థులు చిన్నచిన్న కారణాలకే దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరీక్షలు తప్పుతామేమోనని, లేదంటే ఫెయిల య్యామని క్షణికావేశానికి లోనై బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఎన్నో ఆశలతో కనిపెంచిన తల్లిదండ్రులకు కడుపుకోతను మిగులుస్తున్నారు. గతేడాది ఇంటర్ ఫెయిలయ్యామని ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. హాస్టల్ బాత్రూం గదిలో ఉరేసుకుని, రైలుపట్టాలపై పడి, గడ్డి మందుతాగి, సూసైడ్ నోట్‌రాసి ఇలా అర్ధాంతరంగా తనువులు చాలించారు. ఇది అత్యంత బాధాకరం. ఈ చావులన్నింటికీ మూలాన్ని పరిశీలిస్తే మానసిక ఒత్తిడి ఒకటైతే, తల్లిదండ్రులు ఏమంటారోనన్న భయం, యాజమాన్యాల వేధింపులు మరోటి. పోయిన సం వత్సరం అనుశ్రీ అనే విద్యార్థి ఇంగ్లీష్ రావడం లేదని సూసైడ్ చేసుకుని తల్లిదండ్రులకు తీరనివేదన మిగిల్చింది. ఇంగ్లీష్ అనేదే జీవితమా? అది లేకుంటే బతకలేమా? తెలుగులో చదువుకున్న వారికి ఉద్యోగాలు రావా, లేవా? మిమ్మల్ని పెంచిపెద్ద చేసిన తల్లిదండ్రులకు ఎందుకీ శోకం? ఒక్కసారైనా వారి స్థానంలో ఉండి ఆలోచించారా? శివ కుమార్ అనే విద్యార్థి కూడా 'క్షమించండి నాన్న. మీరు నాకోసం ఎన్నో చేశారు. కానీ నేను పరీక్షకు హాజరు కాలేకపోయాను' అని సూసైడ్‌నోట్ రాసి కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎందుకీ అఘాయిత్యం? కారణాలేవైనా ఉండొచ్చు. పరీక్షకు హాజరు కాకపోవడం చనిపోయేంత పెద్దతప్పా? సప్లిమెంటరీ రాసుకోవచ్చు, లేదంటే మరో ఏడాది అను కున్న ఫలితాలు సాధించవచ్చు. రెండు పదులు కూడా నిండని వయసు, అప్పుడే జీవితం అయిపోదు కదా. లక్ష్యసాధనలో కొందరు తొందరగా, మరికొందరు ఆలస్యంగా చేరుకుంటారు. అంతమాత్రనా తమ జీవితమే వ్యర్థమనే స్థాయికి రావడం, ఆలా ఆలోచించడం, కొత్తదారుల్ని అన్వేషించకపోవడమే. 'ఏది తనంతట తన దరికి రాదు, శోధించి సాధించాలి' అంటారు శ్రీశ్రీ. మనిషి జీవితంలో ముఖ్యమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సరైనమార్గాన్ని ఎంచుకోవడం కీలకం. చక్కని ప్రణాళికతో పాటు ఒత్తిడికి అధిగమించడం ప్రధానం. మరో అంశం విద్యార్థులను ప్రోత్సహించడం. ఇది ఉపాధ్యాయ, అధ్యాపకుల కర్తవ్యం. ఎందుకంటే, ఇటీవల వికారాబాద్‌లో జరిగిన ఓ ఘటన టీచర్ల బాధ్యతారహిత్యాన్ని బహిర్గతపరిచింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన టెన్త్‌క్లాస్ ఫేర్‌వెల్ పార్టీలో పెద్దయ్యాక ఏమవుదామనుకుంటున్నావు? అని ఓ బాలికను టీచర్ ప్రశ్నించగా వెటర్నరీ డాక్టర్‌ను అవుతానని బదు లిచ్చింది. 'నీ ముఖానికి డాక్టర్‌వు అవుతావా? మెడికల్ షాపు పెట్టుకుని బతుకు' అని చిన్నతనంగా మాట్లాడటంతో బాలిక స్కూల్ బిల్డింగ్‌పై నుంచి దూకగా కాలు విరిగింది. దీనికి బాధ్యతెవరిది? సమాజాన్ని ప్రభావితం చేసే వృత్తిలో ఉండి ఇలా అవమానించడం సహేతుకం అనిపించుకోదు. ఇంకో విషయం విద్యాసంస్థల యాజమాన్యం. పోటీ ర్యాంకులతో తమకే అడ్మిషన్లు ఎక్కువగా రావాలని ఆ భారమంతా విద్యార్థుల మీద వేయడం. విద్యార్థి చురుకుదనంగా ఉండాలంటే ఒక్క చదువే కాదు, ఆటాపా టలతో పాటు ఉల్లాసంగా,ఉత్సాహంగా పెరిగే వాతావరణం కూడా అవసరం. విద్యార్థులను ర్యాంకులు తెచ్చే యంత్రాలుగా చూస్తే వారికి కూడా లైఫ్ అంటే చదువులు, ర్యాంకులు అనే భావన కలుగుతుంది. వీరి ఎదుగుదలలో తల్లిదండ్రులది ముఖ్యపాత్ర. తమ పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి పెద్ద ఉద్యోగంలో స్థిరపడాలని కలలు కంటారు. ఫలితాలు తారుమారైతే మాత్రం సహించరు. ఇది వారి పిల్లల్ని దూరం చేసుకోవడమే. ఏం జరిగినా ఫర్వాలేదనే భరోసానివ్వాలి. పరీక్షలనేవి ముగింపు కాదు, అలాగని ప్రారంభమూ కాదు. ఎన్నో అవకాశాలు వస్తుంటాయి, పోతుంటాయి. బాగా రాసినారాయకపోయినా ఉండాల్సింది ఆత్మవిశ్వాసం. ఇదిఉంటే చాలు ఈరోజు ఓడినా రేపు గెలుస్తామ, న్న ఆశ నిన్ను నిరంతరం శ్రమించేలా, తపించేలా చేస్తుంది. నేటి విద్యార్థి లోకానికి మనం ఇవ్వాల్సిందిదే.

# లిథియం నుంచి యురేనియం వరకు.. ఉక్రెయిన్ ఖనిజ కాంతులు



అమెరికా, ఉక్రెయిన్ దేశాల మధ్య జరిగిన ఖనిజాల ఒప్పందంపై సఫలీకృతం కాలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ మధ్య వైట్‌హౌస్‌లో జరిగిన వివాదాస్పద ఓవల్ ఆఫీస్ సమావేశం తర్వాత అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఆశించిన ఖనిజాల ఒప్పందంపై సంతకాలు జరగలేదు.ప్రతిపాదిత పునర్నిర్మాణ పెట్టుబడి నిధి "ఖనిజాలు, హైడ్రోకార్బన్లు, చమురు, వాయు నిక్షేపాలను" సూచిస్తోంది. మరీ ముఖ్యంగా లౌడ్ స్పీకర్లు, కంప్యూటర్ హార్డ్ డ్రైవ్ లతో సహా హైటెక్ ఉత్పత్తుల తయారీకి కీలకమైన లోహాలపై ట్రంప్ ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది.ఓ వైపు రష్యాతో యుద్ధం.. మరో వైపు అమెరికాతో ఖనిజాల ఒప్పందం నేపథ్యంలో ఉక్రెయిన్ ఖనిజ సంపద ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. దాదాపు 15 ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజ వనరులను కలిగి ఉన్నట్లు ఉక్రెయిన్ చెప్పుకుంటోంది. దీని ప్రకారం.. ఇది ఐరోపాలో అత్యంత ఖనిజ వనరులు కలిగిన దేశాలలో ఉక్రెయిన్ ఒకటి. ఇక్కడ లిథియం, టైటానియం, యురేనియం నిల్వలు అధికంగా ఉన్నాయి.

### ఖనిజ వనరుల సంపద

ఉక్రేనియన్ జియాలజికల్ సర్వే నుండి వచ్చిన డేటా ప్రకారం ఉక్రెయిన్ ప్రపంచంలోని ఖనిజ వనరులలో సుమారు 5% కలిగి ఉంది. వీటిలో అమెరికా కీలకమైనవిగా భావించే 50 పదార్థాలలో 23 ఉన్నాయి. ఉక్రెయిన్ వైవిధ్యమైన భౌగోళిక భూభాగం విలువైన ఖనిజాల విస్తృత శ్రేణికి నిలయంగా ఉంది.

లిథియం నిల్వలు

ఉక్రెయిన్ ఐరోపాలో అతిపెద్ద లిథియం నిల్వలను కలిగి ఉంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి నిల్వలలో ఉపయోగించే లిథియం-అయాన్ బ్యాటరీలకు కీలకమైన భాగం. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ వైపు మళ్లడం వల్ల లిథియంకు పెరుగుతున్న డిమాండ్ ఉక్రెయిన్ లిథియం నిక్షేపాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను తెలిజేస్తోంది.

టైటానియం నిల్వలు

ఏరోస్పేస్, సైనిక, వైద్య అనువర్తనాలకు కీలక లోహమైన టైటానియం నిల్వలు ఉక్రెయిన్‌లోనే అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో వెలికితీస్తున్న టైటానియం ఖనిజంలో 7 శాతం ఇక్కడి నుంచే వస్తోంది.

యురేనియం నిల్వలు

లిథియం టైటానియంతో పాటు , ఉక్రెయిన్ ఐరోపాలో అతిపెద్ద యురేనియం నిల్వలకు నిలయంగా ఉంది. ఇది అణుశక్తి ఉత్పత్తికి ఒక కీలక వనరు. ఇక్కడి యురేనియం నిక్షేపాలు ప్రపంచ ఇంధన అవసరాలకు సహకరిస్తూ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.

భౌగోళిక, రాజకీయ, ఆర్థిక ప్రభావాలు

ఉక్రెయిన్ ఖనిజ సంపద వ్యూహాత్మక ప్రాముఖ్యత అతిశయోక్తి కాదు. డిఫెన్స్, హైటెక్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ వంటి పరిశ్రమలకు ఈ వనరుల అందుబాటు కీలకం. రష్యాతో కొనసాగుతున్న సంఘర్షణ, కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ పోటీ ఉక్రెయిన్ నిక్షేపాలపై ఆసక్తిని పెంచింది.

సవాళ్లు.. అవకాశాలు

ఉక్రెయిన్ ఖనిజ సంపద గణనీయమైన అవకాశాలను అందిస్తుండగా, పరిగణించవలసిన సవాళ్లు కూడా ఉన్నాయి. ఈ ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్ కు గణనీయమైన మూలధన పెట్టుబడి సాంకేతిక నైపుణ్యం అవసరం. అదనంగా, రష్యాతో కొనసాగుతున్న సంఘర్షణ మైనింగ్ కార్యకలాపాల స్థిరత్వం భద్రతకు ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, అవసరమైన వనరుల ప్రధాన ప్రపంచ సరఫరాదారుగా ఉక్రెయిన్ సామర్థ్యం బలంగా ఉంది. ఈ దేశం తన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకునే సామర్థ్యం గణనీయమైన ఆర్థిక లాభాలను ఇస్తుంది. ప్రపంచ సరఫరా గొలుసుల వైవిధ్యతకు దోహదం చేస్తుంది.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com



# Cinema

## ఆ లిస్ట్ లోకి బన్నీ.. ఇప్పటికే బాలయ్య, సూర్య..






ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. పుష్ప-2 మూవీ తర్వాత కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అనౌన్స్మెంట్ రాగా, ప్రస్తుతం మేకర్స్ ప్రీప్రొడక్షన్ వర్క్స్ జరుపు తున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తిగా.. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. అందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు మేకర్స్. అయితే అనౌన్స్మెంట్ నుంచే వేరే లెవెల్ లో సినిమాపై బజ్ క్రియేట్ కాగా.. మూవీ నెవ్వర్ బిఫోర్ అనేలా అట్లీ ప్లాన్ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో క్యాస్టింగ్ ను ఫిక్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇం డియా రేంజ్ లో రానున్న ఆ మూ వీలో అల్లు అర్జున్.. హీరో, విలన్ రోల్స్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారికంగా ఎలాంటి అనౌన్స్మెంట్ రాకపోయినప్పటికీ.. టాక్ మాత్రం నిజమేనని తెలుస్తోంది. అయితే ఇప్పటికే అల్లు అర్జున్ కన్నా ముందు కొందరు హీరోలు హీరో, విలన్ రోల్స్ ను పోషించారు. అలా రెండు క్యారెక్టర్స్ లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆ లిస్ట్ లో బాలకృష్ణ, సూర్య, కమల్ హాసన్ తదితరులు ఉన్నారు. సుల్తాన్ మూవీలో సూర్య, అభయ్ లో కమల్ హాసన్, రోబోలో రజినీకాంత్, మానవుడు దానవుడులో కృష్ణ, గోట్ లో విజయ్, ఫ్యాన్ లో షారుఖ్ ఖాన్, జగన్ లో శోభన్ బాబు సహా పలువురు హీరోలు.. డబుల్ క్యారెక్టర్స్ చేశారు. హీరో అండ్ విలన్ రోల్స్ లో కనిపించారు. కానీ వారిలో అందరూ మాత్రం హిట్స్ అందు కోలేకపోయారు. ఇప్పుడు పై హీరోల లిస్ట్ లో అల్లు అర్జున్ కూడా చేరనున్నారు. అయితే విలన్ గెటప్ లో నెవ్వర్ బిఫోర్ అవతార్ లో ఆయన కనిపించనున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. అట్లీ డిజైన్ చేసిన తీరు చూస్తే ఎవరైనా షాక్ అవ్వడం గ్యారెంటీ అని టాక్ వినిపి స్తోంది. సైన్స్ ఫిక్షన్ . సైన్స్ ఫిక్షజానర్ మూవీ కనుక విలన్ రోల్ డిజైనింగ్ ఊహించని రీతిలో ఉండనుందట. ఇక మూవీ విషయానికొస్తే.. 2026లో సినిమా రిలీజ్ అవ్వ నున్నట్లు తెలుస్తోంది. ఐదు గురు హీరోయిన్స్ నటిస్తారని టాక్ వినిపి స్తోంది. అందులో సమంత ఒకరని వార్తలు రాగా.. ఆమె కాదని రీసెంట్ గా క్లారిటీ వచ్చింది. రూ.500 కోట్లకు బడ్జెట్ తో సన్ పిక్చర్స్ నిర్మి స్తున్న ఆ మూ వీలో పలు వురు విదేశీ నటులు కూడా ఉ న్నారని తెలుస్తోంది. మరి బన్నీ- అట్లీ మూవీ ఎప్పుడు మొదలవు తుందో వేచి చూడాలి.

## దాని కోసం నాని మారుతున్నాడా?

రీసెంట్ గా హిట్3 సినిమా తో ప్రేక్షకుల ముందుకొచ్చిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు తన తర్వాతి సినిమా కోసం పెద్ద ఎత్తున మేకోవర్ చేయడానికి రెడీ అవుతున్నాడు. హిట్3 బాక్సాఫీస్ వద్ద దాదాపు ఆఖరి స్థాయికి చేరుకుంది. యూఎస్ఎ, నైజాం లాంటి ప్రాంతాల్లో హిట్3 బ్రేక్ ఈవెన్ అయి, మంచి కలెక్షన్లు రాబట్టుకుంది.కానీ మిగిలిన ఏరియాల్లో మాత్రం హిట్3 మిక్స్డ్ టాక్ తో నిరాశ పరిచిందనే చెప్పాలి. హిట్3 కోసం వీలైనంత కష్టపడటంతో పాటూ ఆ తర్వాత ప్రమోషన్స్ ను ఎంతో యాక్టివ్ గా నిర్వహించిన నాని, ఇప్పుడు చేసేదేమీ లేక తన తర్వాతి సినిమాపై ఫోకస్ పెట్టాడు.

ప్రస్తుతం నాని అమెరికా టూర్ లో ఉన్న విషయం తెలిసిందే.త్వరలోనే ఇండియాకు తిరిగి రానున్న నాని, వచ్చిన తర్వాత ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ లో పాల్గొననున్నాడు. సికింద్రాబాద్ ప్రాంతంలో జరిగే పీరియాడికల్ డ్రామాగా ది ప్యారడైజ్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాని లుక్ నుంచి క్యారెక్టర్ వరకు అన్నీ చాలా కొత్తగా ఉండనున్నట్టు ఆల్రెడీ ప్యారడైజ్ నుంచి వచ్చిన రా స్టేట్‌మెంట్ చూస్తే అర్థమైపోతుంది. నానికి దసరా లాంటి బ్లాక్ బస్టర్ ను అందించిన శ్రీకాంత్ ఓదెల ది ప్యారడైజ్ కు దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. ఈసారి దసరాను మించిన మాస్ ఉంటుందని ఇప్పటికే నాని, శ్రీకాంత్ పలుమార్లు చెప్పగా, ఈ సినిమాలో నాని తెలంగాణ యాస మాట్లాడనున్నాడు. ప్యారడైజ్ మ్యాడ్ మ్యాక్స్ ఫిల్మ్ అని చెప్పిన నాని ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న నాని, నార్త్ లో మాత్రం ఇంకా తనదైన ముద్ర వేయలేకపోయాడు. ది ప్యారడైజ్ సినిమా తనకు పాన్ ఇండియన్ స్థాయిలో గుర్తింపు తెస్తుందని నాని నమ్ముతున్నాడు. ప్యారడైజ్ తో ఎలాగైనా దేశవ్యాప్తంగా తన ఉనికిని చాటాలని నాని టార్గెట్ గా పెట్టుకున్నాడు.




## ఫరియా రెడ్ గ్లామర్.. వ్వాటే క్యూట్ లుక్స్!





ఫరియా అబ్దుల్లా మరోసారి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎరుపు రంగు డ్రెస్‌లో ఆమె ఫోజులు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా ఆమె స్టైలిష్ లుక్, వెనకకీ వదిలిన జుట్టు, ఫ్లవర్ హేర్ పిన్ స్టయిల్ ఆమెకు మరింత ప్రత్యేకత తెచ్చింది. ఒక్కో ఫొటోలో ఫరియా ఇచ్చిన హావభావాలు ఫ్యాన్స్‌కి కనువిందు చేస్తున్నాయి. ఫరియా కెరీర్ విషయానికొస్తే.. 'జాతిరత్నాలు' మూవీతో ఘనవిజయం అందుకున్న ఈ బ్యూటీ, ఆ తర్వాత 'మత్తు వదలరా 2', 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' వంటి సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ఫరియా, టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. తన సొగసు, టాలెంట్ నః రెండింటినీ సమంగా హైలెట్ చేస్తూ, గ్లామర్ పరంగా కూడా ఎక్స్‌ప్లోర్ అవుతోంది. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఈ ఫొటో షూట్ మరికొంత మంది డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ కళ్లల్లో పడేలా చేసింది. ఎరుపు రంగు గౌన్‌తో చేసిన ఈ బోల్డ్ ఫొటో షూట్‌లో ఫరియా గ్లామర్, క్యూట్‌నెస్ రెండింటినీ సమపాళ్లలో చూపించింది. ఫొటోలు మాత్రమే కాదు, అవి తీసిన విధానం, లైట్ ఎఫెక్ట్స్, ఫరియా ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ ఆన్‌లైన్‌లో మళ్లీ ట్రెండ్ అవుతున్నాయి. ఫరియా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి, తరచూ ఫ్యాషన్ ఫొటోషూట్లతో పాటు వ్యక్తిగత లైఫ్‌కి సంబంధించిన కొన్ని ఫన్నీ అప్‌డేట్స్ కూడా షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాన్స్‌కి క్లోజ్‌గా ఉండే ప్రయత్నం చేస్తూ, ఒక వెర్సటైల్ యాక్ట్రెస్‌గా తనను మలచుకుంటోంది. తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌లో అమ్మడు ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. చివరగా మత్తు వదలరా 2సినిమాతో అమ్మడు మంచి విజయాన్ని అందుకుంది. ఇక నెక్స్ట్ ఒక తమిళ సినిమాలో కనిపించనుంది. తెలుగులో కూడా ఒక రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నట్లు టాక్.

## రంగంలోకి నాల్గవ సింగం రెడీనా!

- సింగం 4 -%కి సమయం ఆసన్నమైందా? సూర్య మళ్లీ గర్జించాల్సిన సమయమొచ్చిందా? అంటే అవుననే అనాలి. సూర్యకి కొంత కాలంగా సరైన కమర్షియల్ సక్సెస్ ఒక్కటీ లేదు. %-%కంగువ%-% తో పీరియాడిక్ ప్రయత్నం చేసి భారీ దెబ్బ తిన్నాడు. ఇటీవలే %-%రెట్రో%-% కూడా రిలీజ్ అయింది. ఓ కమర్షియల్ ఎంటర్ టైనర్ గానే రిలీజ్ అయినా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. రెగ్యులర్ సినిమాగా తేలిపోయింది. దీంతో సూర్యకి బ్యాక్ టూ బ్యాక్ ఫెయిల్యూర్స్ తప్పలేదు. ప్రస్తుతం చేస్తోన్న 45వ చిత్రం పక్కా కమర్షియల్ ఎంటర్ టైనరే. కానీ దర్శకుడు కొత్త వాడు కావడంతో ఎలా ఉంటుంది? అనే టెన్షన్ అభిమానుల్లో ఉంది. ఈ నేపథ్యంలో అభిమానులు నాల్గవ %-%సింగం%-% రంగంలోకి దిగాలంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడు తున్నారు. ఉయ్ ఆర్ వెయిటింగ్ అంటూ పోస్టులు చేస్తున్నారు. నిజానికి సింగం 4 ఇప్పటికే చేయాలి. కానీ హరితో ఎందుకనో చేతులు కలపలేదు. %-%సింగం 3%-% రిలీజ్ అయి ఇప్పటికే ఏడేళ్లు గడిచిపోయింది. అప్పటి నుంచి సూర్య-హరి వేర్వేరు చిత్రాలు చేస్తున్నారు తప్ప %-%సింగం 4%-% గురించి ఆలోచించలేదు. %-%సింగం%-- -%సింగం 2%-%కి మధ్య కేవలం రెండు..మూడేళ్లు మాత్రమే గ్యాప్ తీసుకున్నారు. కానీ నాల్గవ సింగం విషయంలోనే డిలే చేస్తున్నారు. సరైన స్టోరీ పాయింట్ దొరక్కపోవడంతోనే ఆలస్యం జరుగుతుంది. పాయింట్ కుదిరిందంటే హరి మెరుపు వేగంతో అల్లుకుపోతాడు. అతడి సినిమాల ఫార్మెట్ ఎలా ఉంటుం దన్నది చెప్పాల్సిన పనిలేదు. వన్ మ్యాన్ షోలా సాగిపోతుంది. హరి గత సినిమా రత్నం కూడా సరైన ఫలితం సాధించలేదు. ప్రస్తుతం ప్రశాంత్ హీరోగా ఓ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాతైనా నాల్గవ సింగం పనులు మొదలు పెట్టాలని అభిమానులు కోరుతున్నారు.



## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో







తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.

## సూపర్ హిట్ సీక్వెల్.. ఈసారేం చేస్తారో..?



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లీడ్ రోల్ లో నిథిలన్ స్వామినాథన్ డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా మహారాజ. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సినిమా అది. లాస్ట్ ఇయర్ లో అటు కమర్షియల్ హిట్ గానే కాదు ప్రేక్షకుల ప్రశంసలు కూడా అదే రేంజ్ లో అందుకున్న సినిమా మహారాజ. ఈ సినిమాను దర్శకుడు తెరకెక్కించిన తీరు అందులో విజయ్ సేతుపతి యాక్టింగ్ దేనికదే ప్రత్యేకం అనిపించాయి. ఈ సినిమా తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా మంచి సక్సెస్ అందుకుంది. ఐతే మహారాజ సినిమా తో సూపర్ హిట్ అందుకున్న విజయ్ సేతుపతి, నిథిలన్ కాంబో ఈ మూవీ సీక్వెల్ కి రెడీ అవుతున్నారని తెలుస్తుంది. కోలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం నిథిలన్ స్వామినాథన్ మహారాజ సీక్వెల్ కథను సిద్ధం చేశాడట. ఆ కథ విజయ్ సేతుపతికి నచ్చేసిందని తెలుస్తుంది. త్వరలోనే సినిమా అనౌన్స్ మెంట్ రాబోతుందని అంటున్నారు. విజయ్ సేతుపతి కథ నమ్మి చేసిన సినిమా కాబట్టే ప్రాజెక్ట్ అంత మంచి సక్సెస్ అయ్యింది. మహారాజ సీక్వెల్ కథ ఎలా ఉంటుంది.. అందులో హీరో ఏం చేస్తాడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. ఆడియన్స్ కూడా మహారాజ లాంటి సినిమాలు చూడాలని ఆశపడుతున్నారు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల కన్నా బెటర్ గా కథతో పాటు ఒక మంచి మెసేజ్ తో మహారాజ వచ్చింది. అంతేకాదు ఆడియన్స్ ని ఎమోషనల్ గా మెప్పించింది. అందుకే సినిమాను అంత పెద్ద హిట్ చేశారు. మహారాజ సినిమాను ఈమధ్యనే జపాన్ లో కూడా రిలీజ్ చేశారు. అక్కడ కూడా సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మహారాజ సీక్వెల్ అనగానే ఆ సినిమా లవర్స్ అంతా సూపర్ అనేస్తున్నారు. విజయ్ సేతుపతి కథల సెలక్షన్ మీద వాళ్లకి కాన్ఫిడెన్స్ ఉంది. అందుకే ఈ సినిమా కూడా తప్పకుండా సూపర్ హిట్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి పూరీ జగన్నాథ్ తో బెగ్గర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో పాటు ఒక వెబ్ సీరీస్ కు సైన్ చేసినట్టు తెలుస్తుంది. మహారాజ 2 సినిమా అనౌన్స్ మెంట్ తోనే సినిమాపై సూపర్ బజ్ రాబోతుందని తెలుస్తుంది. మరి ఈసారి విజయ్ సేతుపతి, నిథిలన్ స్వామినాథన్ ఏం చేస్తారో అని ఫ్యాన్స్ ఎగ్జైట్ గా ఉన్నారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.